ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 110
పేజీలు : 3
గురువారం, జనవరి 08, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# 2.33 లక్షల నిషేధిత సిగిరెట్లను పట్టివేత

- ఏసీపీ టాస్క్ ఫోర్స్



**టి మీడియా,జనవరి 7,ఖమ్మం** :నగరంలోని శ్రీనివాస్ నగర్ ఎస్ఎస్వి టవర్స్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత సిగిరెట్లను విక్రయిస్తున్న శ్రీ రామ్ రమేష్ బాబు ను అదుపులోకి తీసుకోని ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించి నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.లి అనుమతి లేని, నిషేధించిన సిగరెట్ల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారంతో స్థానిక పోలీసులతో కలసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేని నిషేధించబడిన, హానికరమైన నిషేధిత వివిధ బ్రాండ్ల సిగరెట్ల నిల్వలు

మిగతా 2లో

# మంత్రుల కమీషన్‌ల కక్కుర్తే



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టీ మీడియా, జనవరి 7, ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ఈ కార్యక్రమం జరిగింది.నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు.ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. వారు 30 శాతం చొప్పున కమీషన్‌లు వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప జిల్లాకు పనికొచ్చే పనులు ఒక్కటి కూడా చేయడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపెట్టారని, ఇదిస్తాం.. అదిస్తాం అని నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏదీ ఇవ్వలేదని విమర్శించారు.అశ్వారావుపేటలో ఒక్క సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు నీళ్ల ఇచ్చేలా కేసీఆర్ డిజైన్ చేశారని కేటీఆర్ చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, ఇల్లందు నియోజకవర్గంలో 20 వేల

మిగతా 2లో




## జాతీయ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన మంత్రి

**టీ మీడియా జనవరి 7,పినపాక ప్రతినిధి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం వేదికగా 69 వ ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ క్రీడలను జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి, సీతక్క, జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేతృత్వంలో గిరిజన ప్రాంతంలో జరుగుతున్న కబడ్డీ పోటీలు జిల్లాకే కాదు రాష్ట్రానికే గర్వకారణం అన్నారు.అలాగే గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయి అవకాశాల దిశగా నడిపించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దూర దృష్టి గల ఆలోచనల ఫలితంగా రూపు దిద్దుకున్న సీఎం కప్ 2025-26 కార్యక్రమం యువత భవిష్యత్ ను మార్చే విప్లవాత్మక ప్రయత్నం అని స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ శాఖ మంత్రి వాకిటీ శ్రీహరి స్పష్టం చేసారు.

**ప్రతిభ వృధా కాకూడదు.. ఎమ్మెల్యే పాయం...**

పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మన నియోజక వర్గంలో ఒక్క క్రీడా ప్రతిభ వృధా కాకూడదని, ప్రతి గ్రామంలో యువత క్రీడల్లో ముందుకు రావాలని సీఎం కప్ క్రమ శిక్షణతో కూడిన బలమైన ఆరోగ్య వంతమైన భవిష్యత్ కు బాట వేస్తుంది అని యువతకు శక్తివంతమైన పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐ టీ డీ ఏ పీ ఓ రాహుల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, క్రీడా కారులు, విద్యార్థులు, అభిమానులు, వివిధ పార్టీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

- రెండు సంవత్సరాలలో రెండు విడతలు
- మంత్రులు పొంగులేటి,ఉత్తమ్



**టీ మీడియా, డిసెంబర్ 7 , హుజూర్ నగర్ :** సూర్యా పేట జిల్లా, హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం సమీపంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇండ్లకాలనీ లోనిర్మాణాలను మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, గృహనిర్మాణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ తో కలిసి సమీక్షంచడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లను , సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కలిసి తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనడం జరిగింది. హుజూర్ నగర్ లో చేపట్టిన 2160 ఇందిరమ్మ హౌసింగ్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం. రామస్వామి గుట్ట లో చేపట్టిన ఇండ్లనన్నింటిని మార్చి 31 నాటికి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే క్షత్రస్థాయిలో పరిశీలించి మిగిలిపోయిన పనులన్నింటిని గుర్తించి పనుల పూర్తికి ప్రతిపాదనలు పంపించాలని, గృహ నిర్మాణాలు, రోడ్లు, విద్యుత్, తాగునీరు, వంటి మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేయాలని ఆదేశించాము. హుజూర్ నగర్ కాలనీ పూర్తికి ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పురోగతిని పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించడం జరిగింది. మిగిలిపోయిన పనుల పూర్తికి అవసరమైన అంచనాలను రూపొందించి పంపిస్తే ఈ నెల 15లోగా అనుమతులు మంజూరు మంజూరు చేస్తనని. అవసరమైతే పనులను విభజించి పూర్తి చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.రాజకీయాల కతీతంగా కులం, మతం, వర్గం పేరు అడగకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం. ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్లు కట్టిస్తున్నాం, ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నాం.ఇటీవల అసెంబ్లీలో గౌరవ ఎమ్మెల్యేలు మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు, అలాగే గతంలో గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్లను పూర్తి చేయాలని ఇతర పార్టీ ల ఎం ఎల్ ఏ ఏ లు కోరారు, వాటిని కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. గత ప్రభుత్వం కాళేశ్వరం కడితే కమిషన్ వస్తుందని ఆలోచించింది తప్ప పేదవాడికి ఇండ్లు కట్టించలేదన్నారు. అంతేకాక గృహ నిర్మాణ శాఖను అస్తవ్యస్తం చేసింది.గృహ నిర్మాణ పాలసీ ప్రకారం బహు పేదల నుండి ఇండ్లకు దరఖాస్తులను తీసుకొని మార్చి 31 లోపు వారికి ఇల్లు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించాము. ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారులను గుర్తించి తుది జాబితా రూపొందించాలని చెప్పడం జరిగింది.





## ఎక్స్ లెంట్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**టీ మీడియా, డిసెంబర్ 7 , అశ్వాపురం :** హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగితే తన అజాగ్రత్త వల్ల కుటుంబం రోడ్డున పడుతుంది అంటే ఎంత బాధాకరమైన విషయం. కాబట్టి రోడ్డు నియమాలను తప్పక పాటించాలని ఉద్దేశం ప్రతి ఒక్కరిలో ఉండాలి అని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమర్ ఫారూఖ్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 సందర్భంగా ఆర్టిఏ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం అశ్వాపురంలోని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రత ముఖ్యాంశాలు వివరించారు. విద్యార్థులు పాఠశాల బస్సులను, వాహనాలను ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు,రోడ్డు దాటేటప్పుడు వాహనాలను చూసుకొని దాటాలని, ప్రయాణంలో కూడా ఏ వాహనం ఎక్కిన దిగిన చూసుకోవాలని మీ తల్లిదండ్రుల చేయి విడవకూడదని అన్నారు అదేవిధంగా మీ తల్లిదండ్రులు ద్విచక్ర వాహనల పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని వారికి మీరు చదువుతున్న పుస్తకాలలోని భద్రత సూచికలను చూపించాలని, కార్లు లో మరియు ఇతర వాహనాలు ప్రయాణించడం సీటు బెల్ట్ పెట్టుకోవడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కూడా చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్ కుమార్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సిబంది,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## స్మశానవాటికకు దారి కోసం తహసిల్దార్ కు సర్పంచ్ సదర్ లాల్ వినతిపత్రం

**టీ మీడియా,డిసెంబర్ 7, అశ్వాపురం:** అశ్వాపురం గ్రామపంచాయతీ లో గల చింతల చెరువు కు దగ్గర లోని స్మశాన వాటికకు దారి ని కేటాయించాలి అని తహసిల్దార్ మణిదర్ కి అశ్వాపురం సర్పంచ్ బానోతు సదర్ లాల్ వినతి పత్రం సమర్పించారు.అశ్వాపురం ఎస్.సి కాలనీలో కాని కాలవబజార్ లో కానీ ఎవరైనా చనిపోతే పెళ్లిళ్ళు,ఫంక్షన్లు పండగల సమయంలో కూడా ఇండ్ల మధ్య నుంచి మృతదేహాలను తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి వస్తున్నది, కావున ఊరి బయటి నుండి స్మశానవాటికకు మృతదేహాలను తీసుకుని వెళ్ళుటకు గతం లో ఉన్న కలిబాట సుమారు 120 మీటర్లను గ్రామపంచాయతీ వారికి కేటాయించగలరని కోరినారు. పంచాయతీ కి కేటాయిస్తే అట్టి రోడ్డు ను అభివృద్ధి చేస్తాము అని వినతి పత్రం సమర్పించగా ఇట్టి విషయాన్ని తహసిల్దార్ మణిధర్ త్వరగా పరిష్కరిస్తారని తెలియచేసినారు. ఇట్టి కార్యక్రమం లో ఉపసర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రులు కమీషన్ల కక్కుర్తి

ఎకరాలకు, కొత్తగూడెంలో 10 వేల ఎకరాలకు, వైరాలో 20 వేల ఎకరాలకు నీళ్లిచ్చేలా కేసీఆర్‌గారు సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఆ ప్రాజెక్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఈ రెండేళ్లలో ప్రభుత్వం చేసింది ఏమైనా ఉందంటే.. అది ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలేనని, కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## 2.33 లక్షల నిషేధిత సిగిరెట్లను పట్టివేత

ఉన్నట్లు గుర్తించారు. సుమారు 2,33,000/- విలువ ఉంటుందని తెలిపారు.
స్వాధీనం చేసుకున్న వివరాలు:
1) పారిస్ సిగరెట్ పెట్టెలు (28) వ2) గుడాన్ గరోమ్ సిగరెట్ పెట్టెలు (51)
3) ఎస్సే గోల్డ్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు (11)
4) ఎస్సే లైట్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు (49)
5) ఏఐఓ సిగరెట్ పెట్టెలు (176)

# ఖమ్మం నగరం లో మాజీ ఎంపీ నామ పర్యటన

### కూరాకుల , దిరిశాల, గొల్లపూడి కుటుంబాలకు పరామర్శ



**టి మీడియా, జనవరి7, ఖమ్మం :** బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం నగరం లో పర్యటించారు. అందులో భాగంగా పలువురి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ముందుగా నగరంలోని శ్రీనగర్ కాలనీ నందు దిరిశాల వెంకటేశ్వరరావు (డివి) గారి మాతృమూర్తి మంగమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కురాకుల పుల్లయ్య ఇటీవల మరణించగా వి వెంకటాయపాలెం లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దానయ్య, ఆత్మ డైరెక్టర్ బానోత్ కీమా, మాజీ ఉప సర్పంచ్ లు లాల్ సింగ్, శంకర్, నాయకులు కోటేశ్వరరావు, ఆనంద్ రావు, సత్యం, బాబు, కిరణ్, రమేష్, శంకర్, శ్రీకాంత్, శివ, సూరి పాల్గొన్నారు. అక్కడ నుండి గోపాలపురం చేరుకొని ఇటీవల మరణించిన గొల్లపూడి నరసింహారావు నివాసానికి వెళ్లి వారి కుమారుడు రాంప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో వైరా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, గొడ్డేటి మాధవరావు, పారా నాగేశ్వరరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, కోలేటి నవీన్, తోడేటి లింగయ్య, కొటారి రాఘవరావు, మహిళా నాయకులు చింతలచెర్వు లక్ష్మ, చిత్తూరు ఇందుమతి, గొల్లపూడి సతీష్,వేగినాటి ప్రసాద్, భూక్యా అశోక్, మోహన్, నరసింహ, ఉపేందర్, వెంకట్, యువజన నాయకులు రేగళ్ళ కృష్ణ ప్రసాద్, చీకటి రాంబాబు, అబ్బురి రామన్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి...

**-హెల్మెట్, సీటుబెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలి**


**-అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమర్ ఫారూఖ్**

**టీ మీడియా, జనవరి 7, పినపాక ప్రతినిధి:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమర్ ఫారుక్ అన్నారు. 2026 జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ఆర్టీఏ భద్రాచలం ఆర్టిఏ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం అశ్వాపురం మండలంలోని ఎక్సలెంట్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్య అంశాలను వివరించారు. పాఠశాల బస్సులు, ఇతర వాహనాల్లో ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా వాహనాలను గమనించి దాటాలని సూచించారు. ప్రయాణ సమయంలో తల్లిదండ్రుల చేయి విడవకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలనన్నారు. విద్యార్థులు తాము చదువుతున్న పుస్తకాలలోని రోడ్డు భద్రత సూచికలను తల్లిదండ్రులకు చూపించి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్టీఏ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు



**టీ మీడియా, జనవరి 7, వైరా:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కారేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ప్రిన్సిపాల్ ధారా సావిత్రి బుధవారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఐదవ తరగతిలో 80 సీట్లకుగాను 60 మైనార్టీలకు, 20 ఇతరులకు, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, బైపీసీలలో గ్రూప్‌కు 80 సీట్లకుగాను 60 మైనార్టీలకు, 20 ఇతరులకు కేటాయించారు.అదేవిధంగా 6,7,8,9,10 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను మొదటగా మైనారిటీలకు ప్రాధాన్యతనిస్తూ ఇతరులకు అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. ప్రవేశాల కోసం విద్యార్థులు నేరుగా పాఠశాల/కళాశాలలో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9704770360 (ప్రిన్సిపల్), 7995057902 (పాఠశాల) ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## మున్నేరు వంతెనపై కార్లు, ఆటోల రాకపోకలకు అనుమతి

**టీ మీడియా, జనవరి 7, ఖమ్మం రూరల్ :** సంక్రాతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి ఈ నెల జనవరి 20వ తేదీ వరకు నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెనపై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టఅబశ్రీశ్రీర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాల్వఅబశ్రీశ్రీవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ్ పై నుండి ఆటోలు, కార్లను కూడా అనుమతించడం జరుగుతుందని, కావునా ప్రజలందరూ గమనించగలరన్నారు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ కోసం రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని ఆయఅబశ్రీశ్రీన సూచించారు.

## ఎన్నికలకు శరవేగంగా ఏర్పాట్లు

**టీ మీడియా, జనవరి 7, ఖమ్మం రూరల్ :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 32 వార్డులు ఉండగా వాటి పరిధిలో 69 పోలింగ్ బూత్‌లఅబశ్రీశ్రీను ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే డ్రాఫ్ట్ రోల్ ఓటర్ల జాబితా సిద్ధం చేసిన అధికారులు ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను సైతం స్వీకఅబశ్రీశ్రీరించారు. ఒకవైపు ఓటరు తుది జాబితా రూపొందించే పనిలో ఉన్న మున్సిపల్ అధికారులు మరోవైపు పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ల రూట్ మ్యాప్, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన నిర్వహణ సిబ్బంది, అధికారుల నియామక ప్రక్రియలో పూర్తిగా నిమగ్నమయ్యారు. గతంలో మున్సిపాలిటీ ఏర్పాటు కాకముందు మొత్తం 65 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఈ దఫా ఎన్నికల్లో అదనంగా మరో నాలుగు పోలింగ్ బూత్‌లఅబశ్రీశ్రీను ఈఎంసీ అధికారులు గుర్తించారు. ప్రతి 600 మంది ఓటర్లకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో మొత్తం 69 పోలింగ్ బూత్‌లఅబశ్రీశ్రీను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో పోలింగ్ బూతుల ఏర్పాటుకు సంబంధించి అధికారికంగా ప్రకటించనున్నారు.





## సీతారామ డిస్ట్రిబ్యూటరీ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- భూసేకరణపై అధికారులతో సమీక్ష

**టీ మీడియా, జనవరి 7, ఖమ్మం**

సీతారామ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులకు భూసేకరణపై, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మైనర్ కాల్వ ద్వారా కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 12 వేల 454 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందని, దీనికి సంబంధించి అవసరమైన భూముల సేకరణ కోసం పెనుబల్లి మండలంలో ఎస్.డి.ఆర్. ప్రక్రియ ఫిబ్రవరి 3, 2026 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు సంబంధించి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసి 45 రోజులు గడువు ముగిసిన తర్వాత భూముల సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించి చట్టం ప్రకారం అవార్డు జారీ, తదుపరి చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సర్వేయర్లు, సంబంధిత మండల తహసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రేపు జాబ్ మేళా

**టి మీడియా, జనవరి7, ఖమ్మం**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 9న ఉదయం 10 గంటలకు మోడల్ కేరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం దాదాపు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

## పెద్ద ఆర్లగూడెంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ

**టి మీడియా, జనవరి7, దుమ్ముగూడెం**

మండలంలోని పెద్ద ఆర్లగూడెం గ్రామపంచాయతీ క్లస్టర్ పరిధిలో జరిగే సీఎం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్లగూడెం గ్రామ పంచాయతీ క్లస్టర్ పరిధిలో తొమ్మిది పంచాయతీలకు ఈనెల 17 నుండి 22వ తేదీలలో 6రోజుల పాటు క్రీడలు ఉంటాయని ఎంపీడీవో ఎన్.వివేక్ రామ్ తెలియజేశారు. సీనియర్, జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను జరుపుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడల్లో క్రీడాకారులు యువకులు, విద్యార్థులు ఉత్సాహవంతులు పాల్గొని ప్రతిభ చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఆర్లగూడెం మాజీ ఉప సర్పంచ్ కొరస నరసింహారావు, పంచాయతీ శైలజ, ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్, పిడి వసంతం, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# చెప్పిందే మెనూ.. పెట్టిందే తిను

## -రోజూ అన్నం, నీళ్లచారే

**టీ మీడియా, జనవరి 7, టేకులపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి స్కూల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పెట్టడం లేదని, రోజు పప్పుచారునే పెడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. వంట నిర్వాహకురాలు రోజూ అన్నం, నీళ్లచారే వడ్డిస్తుండఅబశ్రీశ్రీడంతో భోజనం చేయలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదఅబశ్రీశ్రీన వ్యక్తం చేశారు. భోజనం సరిపడా పెట్టట్లేదని ఆరోపించారు. ప్రతిరోజు నీళ్ల చారు, నెలకు ఒక్కసారే కోడిగుడ్డు పెడుతుందన్నారు. గంటే చారు, పిరికేడు అన్నంతో సరిపెట్టుకోవాలని వంట నిర్వాహకురాలు ఆదేశిస్తుందఅబశ్రీశ్రీని తెలిపారు. విషఅబశ్రీశ్రీయాన్ని ఉపాధ్యాయులఅబశ్రీశ్రీకు ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. బియ్యం మిగిల్చుకుంటూ ఇద్దరు చేయాల్సిన వంట ఒక్కరే చేస్తుందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ విషఅబశ్రీశ్రీయమై హెచ్ఎం మంగీలాల్‌ను వివరఅబశ్రీశ్రీణ కోరగా ప్రతి రోజు పప్పునే పెడుతున్న మాట వాస్తవమే అన్నారు. వంట నిర్వాహఅబశ్రీశ్రీకురాలు వాస్తవంగా కొడిగుడ్లు పెట్టడం లేదఅబశ్రీశ్రీన్నారు. నాణ్యతతో పెట్టమని హెచ్చరిస్తునే ఉన్నామఅబశ్రీశ్రీని, అయినా వీనడం లేదని హెచ్ఎం తెలిపారు.



# బ్యారేజీ వద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు

## -కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్

**టి మీడియా, జనవరి7,కన్నాయిగూడెం:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల పరిధిలోని సమ్మక్క బ్యారేజీ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించమని ఎస్సై ఇనిగాల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ... కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు అసంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు గురిచేసే వారిని గుర్తించి ప్రజలకు ఇబ్బందులు జరగకుండా చూస్తామని ప్రజలకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. కన్నాయిగూడెం మండలంలో ఎలాంటి ఆసంఘట ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు భాగంగా పోలీసులు తనిఖీలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్వప్నను సన్మానించిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్

**టి మీడియా, జనవరి7,సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్నకు అరుదైన గౌరవం లభించింది.2013 నుండి స్పెషల్ ఆఫీసర్ గా విధుల్లో చేరినప్పటి నుండి అంకిత భావంతో అందించిన సేవలను గుర్తించి పాఠశాల విద్యాశాఖ, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలాస్ హైదరాబాదులో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ స్పెషల్ ఆఫీసర్ స్వప్నని ప్రత్యేకంగా ప్రశంసించారు.నిబద్ధత, స్థిరత్వం, బాలికల విద్య, సంక్షమం పట్ల నూతన బాధ్యతతో నాయకత్వం వహించి విద్యాలయాన్ని ముందుకు నడిపించారని అన్నారు. అలాగే పాఠశాల విద్యా క్రీడలు స్థిరత్వం అద్భుతంగా విద్యాలయం అభివృద్ధి చెందిందని, జిల్లాలో అత్యంత శక్తివంతమైన అధిక పని తీరు కనబరిచిన కేజీబీవీ లలో ఒకటిగా నిలిచిందని అన్నారు. 2013, 14 విద్యా సంవత్సరంలో కేవలం 56 మంది స్టూడెంట్స్ సంఖ్య నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం 100 శాతం విద్యార్థుల నమోదు చేస్తున్నారని ప్రశంసించారు. విద్యతో పాటు బాలికల తల్లిదండ్రుల కు బలమైన విశ్వాసాన్ని కలిగించే విధంగా ఇంటింటికి ప్రచారాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి మంచి ఫలితాలు సాధించిందన్నారు.2024-25 విద్యా సంవత్సరంలో వంద ఎస్ఎస్సి పరీక్షల్లో ఫలితం, అలాగే ఇంటర్మీడియట్లో రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలో విద్యార్థులు టాపర్లుగా నిలిచేందుకు కృషి చేశారు. ఇన్స్పైర్ , సైన్స్ ఫెయిర్, టాలెంట్ టెస్టులు, బహుళ సాహపాట్యవేదికలలో కూడా విద్యార్థులు రాణించారని తెలిపారు. అలాగే స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఫుడ్ ప్రాసెసింగ్, క్రాఫ్ట్ బెకర్ లాంటి వృత్తి విద్యలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇవన్నీ విజయాలు విద్యార్థుల ఇంటర్న్షిప్, పారిశ్రామిక సందర్శన, ఉపాధి నైపుణ్యత, ఉపాధి అవకాశాలకు బాటలు వేశాయని తెలిపారు.అలాగే ఈ విద్యాలయంలో విద్యార్థులచే కేజీబీవీ బ్యాంక్ నిర్వహణ, జాతీయస్థాయిలో ఫ్లోర్ బాల్, కరాటే



వంటి క్రీడల్లోనూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ కలరిపయట్టు, హార్ట్ ఫుల్ నెస్ యోగ, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలోనూ పట్టుదలతో కృషి చేశారని డైరెక్టర్ కొనియాడారు. ఎన్జీవో సహకారంతో కొత్త టాయిలెట్లు, సౌర విద్యుత్ సంస్థాపన, అప్ గ్రేడ్ చేసిన ల్యాబ్ లు, పోషకాహార అభ్యాస వాతావరణం, న్యూట్రి గార్డెన్స్ వంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పించారని తెలిపారు.నిబద్ధత, పట్టుదల, విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసినందుకుగాను స్వప్న కు ఈ సత్కారం చేసినట్లు విద్యాశాఖ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్ పేర్కొన్నారు.

# వీబీ జీరామ్‌జీ పథకం రద్దుకై ఉద్యమించాలి

## సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపు

**టి మీడియా, జనవరి7, వైరాటౌన్**

యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షల సహకారంతో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుత ప్రధాని మోడీ, బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి వీబీ జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చిందని, పేదలకు హాని చేసే పథకాన్ని రద్దుకై కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని, ప్రజలు, వ్యవసాయ కార్మికులను సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. వైరా మండలం విప్పలమడక గ్రామంలో రుద్రాక్షల వెంకటాచారి అధ్యక్షతన జరిగిన శాఖ సమావేశంలో భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ విబి జీరాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజలకు వ్యవసాయ కార్మికులకు ఆసరాగా ఉన్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం పేదల, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వైరా డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి గరిడేపల్లి సుబ్బారావు, వెదుళ్ళ పుల్లయ్య, ముత్తమాల



విజయరాజు, మేడ రాంబాబు, గరిడేపల్లి శ్రీనివాసరావు, గరిడేపల్లి పుల్లారావు, సత్తెనపల్లి శివ, వెదుళ్ళ నాగేశ్వరరావు, గరిడేపల్లి అనిల్, మార్కాపురం కళావతి, రుద్రాక్షల రవి, వెదుళ్ళ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.